# నగర పాలక సంస్థ, గుంటూరు

## పత్రికా ప్రకటన

తేది: 11-4-2025

గుంటూరు నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చి దిద్దుకోవడానికి జిఎంసి చేస్తున్న కృషిలో నగర ప్రముఖులు, వివిధ వ్యాపార సంస్థలు భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ ఇంచార్జి మేయర్ షేక్ సజిలా గారు పిలుపునిచ్చారు. శుక్రవారం తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు నగరపాలక సంస్థకు అందించిన 50 పుష్ కాట్స్ ని కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారు, శాసన సభ్యులు నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి గారు, తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు జిఎం అశోక్ కుమార్ గారితో కలిసి ప్రజారోగ్య కార్మికులకు అందించారు.

ఈ సందర్భంగా ఇంచార్జి మేయర్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు స్ఫూర్తితో గుంటూరు నగరాన్నినగర ప్రజల సహకారంతో స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుకుంటామన్నారు. నగరంలోని నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయడం, గార్బేజ్ పాయింట్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

కమిషనర్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రలో భాగంగా గుంటూరు నగరంలోని తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ వారిని ప్రజారోగ్య రక్షణలో కీలకమైన పారిశుధ్య మెరుగుకు అవసరమైన పుష్ కాట్స్ కావాలన్న వెంటనే అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. నగర ప్రముఖుల చేయూత ద్వారా నగరాన్ని మరింత వేగంగా అభివృద్ధి, స్వచ్ఛత కార్యక్రమాలు విరివిగా చేపడతామన్నారు.

తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మాట్లాడుతూ శర వేగంగా అభివృద్ధి చెందుతున్న గుంటూరు నగరంలో మౌలిక వసతుల కల్పనకు తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ వంటి సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అమలు చేస్తున్న P-4 ద్వారా గుంటూరులో కూడా అన్ని వర్గాల అభివృద్ధి దోహదపడుతుందని తెలిపారు.

ప్రత్తిపాడు శాసన సభ్యులు మాట్లాడుతూ సమాజంలో ఆర్ధికంగా ఉన్నత స్థితికి చేరిన వారు అట్టడుగు వర్గాల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలన్న ముఖ్యమంత్రివర్యులు స్ఫూర్తితో రాష్ట్రంలో ఇప్పటికే అనేక మంది, సంస్థలు ముందుకు వచ్చాయన్నారు. తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ అందించిన పుష్ కాట్స్ గుంటూరు నగరాన్ని స్వచ్ఛ నగరంగా మార్చుకోవడానికి తోడ్పడతాయని పేర్కొన్నారు.

తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ జనరల మేనేజర్ మాట్లాడుతూ బ్యాంక్ ద్వారా గుంటూరు నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగానికి పుష్ కాట్స్ అందించడం ఆనందంగా ఉందని, రానున్న కాలంలో కూడా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, వివిధ డివిజన్ల కార్పోరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.